| | | | |
|---|---|---|---|
| చింద్రిక | 409 | పానిపట్టి | 372 |
| చేంకట | 34 | పీంగుచు | 306 |
| జరము | 368 | మయికిములు | 263 |
| తనాచారి | 415 | మేకులు | 19, 315 |
| తాయిమక్కళాలే | 303 | రాంగి | 38 |
| తిక్కు | 317 | రాంగిన | 306 |
| తొాదలు | 58 | రాంగు | 345, 369 |
| దైలువారు | 240 | లక్కకపురు | 210 |
| దోమటి | 194, 195, 215, 338. | వహామానము | 248 |
| నిదురు | 280 | వాగమై | 160 |
| వచ్చారు | 420 | వెంటాలవెల్లి | 207 |
| పతిపెట్టు | 80 | సూదుంబాడు | 278 |
| పరిజించి | 230 | సొదగిలు | 446 |


## లిపి రూపములు

| లిపిరూపము | సాధురూపము | శి. సంఖ్య |
|---|---|---|
| అందుకొని | అందగొని | 387 |
| అతివెకు | అతివకు | 398 |
| అదు | అందు | 315 |
| ఆయిత్తపడు | ఆయత్తపడు | 316 |
| అవభావము | హావభావము | 284 |
| ఉందాన | ఉన్నదాన | 425, 521 |
| ఎగసక్కెము | ఎకసక్కెము | 373 |
| ఎదుగా | ఎదుగుగా | 397 |
| ఎరపరికము | ఎఱపఱికము | 103 |
| ఎఱంగ | ఎఱుంగ | 311 |

| లిపిరూపము | సాధురూపము | కి. సం |
|---|---|---|
| ఏఁగు | ఏగు | 28 |
| కాఁగిలిఁచు | కౌఁగిలించు | 305 |
| కుచ్ఛెల | కుచ్చెల | 34 |
| కొనాఁడు | కొనియాడు | 48 |
| గగ్గుత్తిక | దగ్గుత్తిక | 6 |
| గన | ఘన | 42 |
| గలితే | గలిగితే | 33 |
| గాఁటము | గాటము | 311, 52 |
| గొంగా | గొవఁగా | 36 |
| గొదగు | గొదుగు | 31 |
| గొర | కొఱ | |
| చాపెఁడు | చేపెఁడు | 33 |
| చాడు | దాఁడు | 1 |
| చిరుముడి | చిడిముడి | 31 |
| చేఁగ | చేగ | 34 |
| చేణ | చేయి | |
| జగ (రంగు) | జిగి | 50 |
| జాళె | జాలె | 33 |
| తాబేళ | తాబేళ్ళ | 24 |
| తుమ్మద | తుమ్మెద | 36 |
| తోఁటి | తోటి | 8 |
| దిబ | దిబ్బ | 24 |
| నాచారు | నాంచారు | 31 |
| నిచ్చన | నిచ్చెన | 38 |
| నిద్దిరించు | నిద్దురించు | 37 |
| నివ్వెరగు | నివ్వెఱఁగు | 33 |
| నెరువేరు | నెఱవేఱు | 24 |
| నెరుసు | నెఱసు | 53 |
| టికెంపు | పటికెంపు | 31 |

వెమ్మది నవ్వినదే నెపము చేసినా
తమ్మి మీఁదఁ బడె నంటాఁ దమకించేవు
యిమ్మల శ్రీ వేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
యిమ్మెల నంతము లాడే వేలరా యీ మాటా ॥ఇన్ని॥

### ముఖారి

అయ్య నాయ్య నీక నరి యాఁక లేఁటికి నీ
వే యింతికి వలచిన యీడకే తెచ్చే వయ్యా ॥పల్లవి॥

చిత్తమొకవంకఁ బెట్టి చేరి నీవు నాకు వట్టి
బత్తు లెంత నేసినాను ఫల మేది
హత్తి నీకు నేనెంత అయములు ముట్టినాను
కత్తిఁ గోసి వట్టె కాక కరఁగీనా మనసు ॥అయ్య॥

చూపు లొకతెపైఁ బెట్టి సొరిది నాతోఁ బెదవి
పైపయిమాట లాడితే పస లేదు
మాపుదాఁకా నిన్నెంత మంచానకుఁ దీసినాను
కోపము వేసటే కాని కూటమి చాలదయ్యా ॥అయ్య॥

కాఁక లొకతెకుఁ జేసి కాయము నాపై వేసితే
మాఁకువలె నుండుఁ గాక మర్మ మంటీనా
తేఁకటతో శ్రీ వేంకటేశ నన్నుఁ గూడితివి
ఆఁకటిరతి వేళకు ఆపెనే నే నయ్యా ॥అయ్య॥

### భైరవి

ఏమైనాఁ జేతువు గాక యింత సేతురా
బూమిలోనివారి నన్నుఁ బురుఁడు వెట్టుదురా ॥పల్లవి॥

వొంటి వేగించఁగా లేక వొద్దికి వచ్చితిఁ గాక
యింటికివచ్చిన మోహ మితవయ్యీనా
మంట దేర నీతోను మాటలా నాదేఁ గాక
కంటకపు నీతో పొందు కానిదే కాదా ॥సిగ్గు॥

చిత్తము నిలువలేక వెలవి నవ్వితిఁ గాక
బత్తి సేయ నీమీఁద పాపము గాదా
తత్తర మావఁగలేక తప్పక చూచితిఁ గాక
హత్తి నీతో మొగమోట మారది కాదా ॥సిగ్గు॥

పొందు మరిగితిఁ గాన పొత్తుకు వచ్చితిఁ గాక
చెంది వేగిరించ నీతోఁ జెల్లునా నాకు
కందువఁ గూడితివి దాఁగలమట్టి చెన్నుఁడవై
అందపు శ్రీ వేంకటేశ అరుదా నాకు ॥సిగ్గు॥ 12

## దేసాళం

ఏఁటికి విన్నుఁ గొనరే మింకా నేల
ఆటల నీయిచ్చ రాజవై బదుకవయ్యా ॥పల్లవి॥

కన్నులనే విన్ను నవ్వి కాఁకల వలపు చల్లి
చన్నుల నొరసి యూపె చలి వాపెను
కన్నచోట్లఁ దెగినగాలిపడగవై నీవు
వన్ని మా దీవెన నిట్టె బదుకవయ్యా ॥ఏఁటికి॥

ముద్దుటుంగరము చూపి మోవిమీఁద మాటలాడి
బద్దుల ని న్నాపె నేయువరిఁ జేసెను
వుద్దండాన నీ విఁక వూరువాడే చెలమవై
తిద్దుబడి నిట్టె ఆరితేరి బదుకవయ్యా ॥ఏఁటికి॥

అట్టె వాతో మాటలాడి యాడి నడుమనడుమ
ముట్టి వచ్చితే నాకెమోము చూచేవు
దట్టమై చుట్టాలు నీకు దండ నుండు టెఱుఁగము
వెట్టికే మాటలాడితి వేగినంతా నేను ॥ వేవా ॥

నంటున నన్ను నవ్వించి నవ్వించి యంతలోనే
కంటకానఁ గన్నుసన్న గావించేవూ
వెంట నీకె తవరులు వేరే వచ్చు టెఱుఁగము
యింటికిఁ బిలుచుకొంటి యేడ కేడో నేను ॥ వేవా ॥

కూరిమిఁ గౌఁగిట నన్ను కుచ్చి కుచ్చియెడనెడ
చేరి చేరి యాకెమీఁద చేయి వేసేవు
వూరట శ్రీవేంకటేశ వూడిగాలవారి వింత
గారవించు టెఱుఁగను కలసితి నేను ॥ వేవా ॥ 59

11-వ రేకు కేదారగౌళ

ఎంత లేదు తలపోఁత యెంచి చూడ నెవ్వరికి
యింతటే నీసతి ననే దిది చాలదా ॥ పల్లవి ॥

చూపుల దవ్వుల నిన్నుఁ జూచితేనే నవ్వితివి
యీపాటికీపాటి యింత చాలదా
వోపి కొండశిలవలె నో యంటే నో యంటివి
ఆ పలుకు కీ పలుకు అంత చాలదా ॥ ఎంత ॥

సోవలఁ దాపవు నన్నుఁ జూడఁ జెలి నంపితివి
యీవాడ కావాడ యింత చాలదా
నీవు వీది నుండఁగాను నిక్కి నిన్నుఁ జూచితేనే
ఆవలిమో మీవ లైతి వంత చాలదా ॥ ఎంత ॥

ప్రేమము నీవే యెఱిఁగి పిలిచి నన్నుఁ గూడితి
నీ మేలు కా మేలు యింత చాలదా
నేమపు శ్రీవేంకటేశ నీ రతియు నా రతియు
ఆమని పై నామ నాయ నంత చాలదా ॥ ఎంత ॥ 60

సరసము నీతో సతి ఆడితే
అరయఁగ గురులాయఁ జెనకులు
పొరుగువారెల్ల పొరచి చూచిరి
తెరదీసి నిదె తెగ వాసలు ||ఔనయ్యా||

కాఁగిటిలో నిన్ను కాంత గూడితేను
మూఁగి నీ మోవివి మంచితేనె చిందెను
అఁగిరి శ్రీవేంకటాధిప సతులు
యేఁగుఁ బెండ్లి సేసె నీడనే రతులు ||ఔనయ్యా|| 106

శ్రీరాగం

బోన మెల్లా చల్ల నారి పొద్దు వోయను
వూని నేము నీకు నిట్టె బుద్ది చెప్పవలెనా ||పల్లవి||

పొత్తుకుఁ బిలిచితేను పొలఁతి దా సిగ్గువడి
చిత్తములోఁ గొంకి చెక్కు చేతఁ బెట్టెని
హత్తి యాపెకు నీమీఁదియాసలెల్లాఁ బెట్టేవు
బత్తి గలిగితే చెయ్యిఁవట్టి తియ్యరాదా ||బోన||

కడి చేసి చేతి కియ్య గా నింతి నవ్వుకొంటా
విడిముడి మారుమోము సేసుకొనీని
అపరి రాదాయ నంటా నాపెతో నలుక లేం
కడు నీకు వేడుకైతే కమ్మి మొక్కరాదా ||బోన||

సతిఁ గాఁగిలించి పట్టి చవులు నోరి కియ్యఁగ
రతి బువ్వ మారగించి రమణి మెచ్చె
యితవై శ్రీవేంకటేశ యీ యలమేలుమంగను
మతకానఁ గూడితివి మరి వేళ లేదా ||బోన|| 107

ఆహిరి

ఇంతలో నిట్లనైతే యింతి గెలిపేయుదా
చింత దీర నాపై కిట్టె చెప్పరాదా ప్రియము ||పల్లవి||

పాడి

ఎట్టన యీ మాటలకు నేనా నీకు
యెట్టునెదురుకట్ల నింక నేటి యానలు ॥పల్లవి॥

అండ నున్నచెలు లెల్లా అట్టే చుట్టాలై వుండఁ గా
నిండుకొన్న లాఁతిదాన నేనా నీకు
వండవండనట్లుగా వారిఁ జూచి నవ్వేవు
యెండ లెల్లా నీడ లాయ నింక నేటి యానలు ॥ఎట్టన॥

యిరుగుపొరుగువారు ఇచ్చకము లాడఁగాను
నెరవుగా విష్వారిని నేనా నీకు
కరఁగి వెలచే వా కతలెల్లా నీసొమ్ము
యెరవు సతములాయ నింక నేటి యానలు ॥ఎట్టన॥

దొమ్మి డిగవువారు తొల్లే నీకు లోనుగాఁగ
నెమ్మినందుకుఁ దోడు నేనా నీకు
కమ్మర శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
యెమ్మె లెల్లా నెరవేరె నింక నేటి యానలు ॥ఎట్టన॥ 117

శ్రీరాగం

మగవాఁడు ధీరుఁడు మనసు విప్పఁగ నోపు
నగవయ్యా ఆపెతోను నాథుఁడవు నీవు ॥పల్లవి॥

వేరుపరియై నదే నిండుకొని యుండ నేర్చు
నారీతి నాఁడికత్తె ఆడు వెంగేలు
మేరతోఁ గోపించ వద్దు మెచ్చ వద్దు ంతలోనే
ఆరితేరి నీచేతిది ఆఁటదానిగుణము ॥మగ॥

చనవరియై నది సమ్మతించు నన్నిటికి
పెనఁగి మంకునోఁజది పెచ్చువెరుగు
కినియఁగ వద్దు మఱి కిందుపడి మొక్క వద్దు
అనయము నీచేతిది ఆఁటదానిగుణము ॥మగ॥

భైరవి

తమక మేలే యింకను నీతలఁపు లాతఁ డెఱుఁగు
నముకమందు నేఁడు నీ చలములెల్లాఁ దీరీని ||పల్లవి||

పేయరాని బావ లతఁడే సేసెఁ గదవే నీకు
మాయదారియుటుక యిటు మఱవఁ గదవే నీవు
అయ నాయ రావే అతఁ డదివో వున్నవాఁడు
కాయ మంటినవుడే నీ కపటమెల్లాఁ బాసీని ||తమక||

కన్నినాఁడే యతఁడూ నీకుఁ గన్నువేసినాఁడూ
యెన్నరాని బిగువు యింక యేల సేయ నీవు
తమ్ముఁదావే యిటకుఁ దగులఁదీసినపుడే
విన్నమొన్నఁ గలవి తన వింద లెల్లఁ బాసీని ||తమక||

చిందనూరితోన నీకు చేయి చాఁచె నితఁడూ
మందెమేళ మేలే వాని మానలేవు నీవు
కందువలర నగులా యిట్టె కనకరాయఁ డివుడూ
విందువలెనే యొనసె శ్రీవేంకటేశుఁ డితఁడు ||తమక|| 126

లలిత

సొలు సొలు మాటలు సక్కనుండవు
జోలికాఁడ మమ్ము నేల పాలసేవు నీవు ||పల్లవి||

పుట్ల మీఁదటి నుద్దులో హెూ యిప్పి యూపారాలు
సెట్లు తామలలోని సేఁతలు మావి
వుట్లువూరువా లెత్తి పొగడుదునో వుండేవో
గట్లు మా సన్ను లేల కదిసేవు నీవు ||సొలు||

మందగోపుటాలలోనిమనికి నీవుండేది.
పంది టిగవులలోనివడుక మా[illegible]
చిందరవందరవని చెప్పుదునో వుండేవో
అందపిపండ్ల కేల యఱ్ఱు చాఁచే విపుడు ||సొలు||

కతలు చెప్పితి నీకు కైకొని వేగినంతాను
వెతల చెమట లార విసరితిని
మతిలో మన్ననలు మరి నే నేమి నెఱుఁగ
సతుల నాయింటి కేల సారె నంపేవయ్యా ॥పెట్టిన॥

నిద్దుర వోకుండఁగాను నీ వొద్దనే కూచుండితి
గద్దించి నీ కాఁక దేర కప్ర మిచ్చితి
ముద్దులే కాని యింకా చుట్టరికా లెఱుఁగను
పెద్దరికాలకు నేల పిలిపించేవయ్యా ॥పెట్టిన॥

పానుపుపైఁ బొరలఁగా పడఁతి నీకుఁ దోడుగా
కానిమ్మని వెలయుఁగాఁ గాఁగిలించితి
మోవాన నుండితి గాని మరి నిన్ను బాసడుగ
పూని శ్రీవేంకటేశుఁడ పొగడ నేలయ్యా ॥పెట్టిన॥ 131

ముఖారి

ఆపోదకాఁడవు నీ వన్నిటాను
ఆ ముద్దులే యడిగి నీ వానతియ్యవయ్యా ॥పల్లవి॥

చిడిముడి నాచేయి చేత [1]బిగ్గఁ బట్టుకొని
కడు నాపెచెవిలో నేకత మాడేవు
తడఁబడి వలపులు దండనుండి యిద్దరిలో
వడిపెఁ జెమటలు యెవ్వతెకుఁగా నయ్యా ॥ఆపోద॥

పంతమున నామీఁదఁ బాదములు చాఁచుకొవే
పొంత నాపె చన్నులపైఁ బొరలేవు
బంతి సుస్వారము నేము పచ్చిపులకలు మీకు
దొంతులాయ చెక్కులనే తొయ్యలికి నయ్యా ॥ఆపోద॥

కనుసన్నలనే నన్ను కందువ కౌఁగిటఁ గూడి
వెనక నాపెనుఁ గూడి వెస నవ్వేవు
ఘనుఁడ శ్రీవేంకటేశ కలగల పాయ మేలు
ఘనమాయ కళలు యేకతలకు నయ్యా ॥ఆపోద॥ 132

1 బిగ్గ = బిగ

పడఁతి నప్పటి నీదుపాదాలు గుద్దు మంటాను
బడివాయ కింటిలోనఁ బవ్వళించేవు
చిడిముడితో నాపె చేతులు నిన్ను సోఁకఁగా
నిడువాలుఁగన్నులకు నిద్ర వచ్చీనా ॥వట్టి॥

తొయ్యలిని నీవద్ద తోడు[1] వుండు మంటాను
పయ్యదపై కేలు చాఁచి పవ్వళించేవు
చయ్యన శ్రీవేంకటేశ సమరతు లాయ మీకు
నెయ్యపు మీ కిందువల్ల నిద్ర వచ్చీనా ॥వట్టి॥ 155

ముఖారి

నేరము లెంచక రావే నిన్నాతఁడు బిలిచీని
వూరకై నవలపులు వుమురఁ బెట్టేవు ॥పల్లవి॥

మగవాఁడెంత చక్కని మగువ గలిగినాను
మిగుల వేరొకతెతో మేలమాడును
తొగరుఁదామెరలలో తుమ్మిదవంటివాఁడు
వెగటున నీ వేల వెంగెము లాడేవే ॥నేరము॥

చెలువుఁ డెంతటి సతి చేఁతలఁదనిపినాను
చెలులచన్నులమీఁద చేయి చాఁచును
వెలఁగి వనములలో చిలుకవంటివాఁడు
కొలఁదిమీర నేల కోపగించేవు ॥నేరము॥

శ్రీవేంకటేశుఁడు శ్రీసతి వుర మెక్కినా
బూనానకుఁ బిలుచు భూరమణి
భావించఁగ నటు నీకొ పొంచరివంటివాఁడు
తానుకొంటి వింత నేం తమక మందేవే ॥నేరము॥ 156

1. వే.పా. ...ండుమంటాను

భైరవి

అంత వెర్రివిరిగా నాడింతురా యీ
మంతనపువిభుఁ డనీ మాటలు మానేవా ॥పల్లవి॥

మింటిమీఁదిచందురునిమేని కందింతురు గాక
కంటిలోనివలుపులు కానఁ బోయ్యేరా
గొంటరివై నా మదిలో కోపమే యెంచేవు గాక
దంట నీ చేఁతలలోనితప్పు లెంచేవా ॥అంత॥

వాలిన[1] చెఱకువింటివంకలే యెంచేవు గాక
నాలుకలో మలక లెన్నఁగ బోయేవా
వాలాయించి నీవు నా వాదులే యెంచేవు గాక
యీలాగు నీ గుణము లింక మానేవా ॥అంత॥

మరిగి యడవితేనె మధుర మెంతురు గాక
సరి మోవితేనెతీపుసాటి వచ్చునా
యిరవైన శ్రీవేంకటేశ నీ కౌఁగిట నన్ను
నిరతి నన్నేలితివి నీవు మఱచేనా ॥అంత॥ 157

27-వ రేకు కాంబోది

ఆడనుం డేమి తగవు అంది చెప్పవే
వాడిక లిన్నియు నాయ వలపు నీకడవే ॥పల్లవి॥

పలికించ నేరుతువు పాదా లొత్త నేరుతువు
సొలసి వాకిలి దీసి చొచ్చి రా గదే
అలుక దీర్పఁగలవు ఆయము లంటఁ గలవు
బలిమి నీ పతితోడఁ బనళించఁగదవే ॥ఆడ॥

పగడసా లాడుదువు పక్కన నవ్వింతువు
మొగము చూ పితనికి మొక్కఁగదవే
పొగడుదు విచ్చకమై పొద్దులు గొంత పుత్తువు
మగనిముసుఁగు చొచ్చి మంతనమాడఁగదే ॥ఆడ॥

1 రే.పా. చఱకువింటి

నిద్దిరింపుచున్న యాడో నెలఁత నే నంటాఁ జూచి
వొద్దఁ బండుండితి నటన్నోహో నీవు
సుద్దులు నాతోవలె నూచించి చన్నులంటి
అద్దలించి మెచ్చె నట అవునా వోయి ॥వింత॥

విలువుటద్దములో నా నీడ చూచి నే నంటా
అలరి పైకొంటివట అవురా నీవు
యెలమి శ్రీవేంకటేశ యిట్టె న న్నేలితివి
యిల నాపెఁ గూడెనట యితవా వోయి ॥వింత॥ 174

సౌరాష్ట్రం

నే నెఱుఁగవా విభుఁడ నీ సుద్దులు
నీ నయగారితనాల నెపాలు సేసేవు ॥పల్లవి॥

ఆనవెట్టి వ న్నెక్కించి అట్టె తూఁగుమంచ మూఁచి
ఆనడుమ నాపెతో మాటాడేవు నీవు
పూని యప్పటి నీవు పువ్వుచెండున వేసి
మోనాన నంతలో నాపెమోవి యానితివి ॥నేనెఱుఁగ॥

చెక్కునొక్కి వేడుక నా చిక్కు దియ్యుచు
వుక్కుసీఁఅ నీ వాపె వొడి వట్టేవు
వెక్కసాన నింటిలోన విందు నాకుఁ బెట్టించి
గక్కన నాపెను నీవు కౌఁగిలించేవు ॥నేనెఱుఁగ॥

పరగ ని(ద్రించు మని పచ్చడము గప్పి పెట్టి
సరవితో నేలితివి సంగడిదాని
యిరవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
పరుసనే ఆపెఁ దెచ్చి సంతసము సేసేవు ॥నేనెఱుఁగ॥ 175

30 వ. రేకు. గౌళ

పాయపువనిత నింత పచ్చి సేతురా
మాయక మూసీని చలముల నింతవలపు ॥పల్లవి॥

పరఁగ గప్పురముతో పరిమళ మింతే కాక
పరిఁ బదిగావఁబోతే చప్పనే కాదా
ధరలోఁ దనవలపు తరితీపు లింతే కాక
బెరసి ముద్దు సేసితే బెల్ల మయ్యీనా ॥ఇట్టి వే॥

మించైన బంగారము మెఱుఁగై తా నుండుఁ గాక
కంచాఁ బెట్టుకొంటే నాఁకలి దీరునా
పంచలఁ దనమాటలు బయలింత లింతే కాక
పంచి వాడుకొనఁబోతే నీ రా డయ్యీనా ॥ఇట్టివే॥

మాయలవూపుటమ్ములు మర్మము నాటు నింతే కాక
కాయము మీఁదట గంటి గానవచ్చీనా
మా యలమేల్మంగఁ గూడి మరిగె నింతే కాక
యే యెడ శ్రీవేంకటేశుఁ డిచ్చకుఁ డయ్యీనా ॥ఇట్టివే॥ 183

ముఖారి

ఇంతవాఁడవు గాకుండితే నిటు సేతువా
వింతలుగా నిట్టె విఱ్ఱవీఁగేవు గాకా ॥పల్లవి॥

అట్టె నేఁ జూడఁగా నీ వాపెతో మాటలాడవా
వొట్టు వెట్టుకొనేవు గా కూరకే నీవు
చుట్టరికపుఁ దనాన సొమ్ములు మెడఁ బెట్టవా
చుట్టువలె వెలఁగంది సాదించేవు గాకా ॥ఇంత॥

నవుపుతో చెలితోడ నవ్వు లెల్లా నవ్వవా
పెనఁగుచు వట్టె సిగ్గు పెంచేవు గాక
తనివోక అప్పటి నీ తమ్ముల మొసఁగవా
వెనకి దొరతనాలు సేసేవు గాకా ॥ఇంత॥

గరిమె నప్పుడే ఆకెఁ గాఁగిలించుకొనవా
విరసానఁ బందెములు వేసేవు గాక
యిరవై శ్రీవేంకటేశ యిట్టె నన్నుఁ గూడవా
మరిగి న న్నందుకే మన్నించేవు గాకా ॥ఇంత॥ 184

తరుణిపై తలఁపు లాతల నీకు నుండినాను
వరుసకుఁ గౌఁగిలించవలెఁగా నీకు
యురవై శ్రీవేంకటేశ యింత సేసి కూడితివి
వరుఁడవైన కీర్తి వలెఁగా నీకు ॥వాడ॥ 200

పాడి

చూతము నీ నిజ మెల్లా సారిది నేఁ డందులోనే
ఆతల నాలికెను ము క్కంటుకొనరాదా ॥పల్లవి॥

కామించి యూపెచన్నులు కరముల నంటవనీ
నా మోము దప్పక చూచి నగరాదా
ఆమనిమోవితేనెల కానవడ నని నీవు
ప్రేమవుటాపెపై నాన పెట్టుకోరాదా ॥చూతము॥

అంగనపొత్తున నీవు అరగించ నని వుమి
మింగక యే డడుగులు మెట్టరాదా
సంగతి నాకె కౌఁగిలి సమరతి సేయనని
చెంగట మరువికినీ చెయ్యెత్తరాదా ॥చూతము॥

పైకొని మీ రిద్దరు బాసలు సేసుకో వని
యీకడ లావణ్యవార్ధి నీఁదరాదా
చేకొని న న్నేలితివి శ్రీవేంకటేశుఁడ
తూకొన్న వలపులను తులఁదూఁగరాదా ॥చూతము॥ 201

భైరవి

అప్పుడేమీ ననకుమీ ఆయము లెందు మోచునో
చొప్పు లెత్తి నిదిగో యే ముట్టరికమో కాని ॥పల్లవి॥

నెలఁత యిదెవ్వతే యీపంటిదే మొగము
అలరు నీ చెల్లెలో అక్కో కాని
కొలచి చూచితే నీ గుబ్బలవంటివే యీకె
బలిమి చన్నుల కొక్కవడి యచ్చో కాని ॥అప్పుడే॥

వెలుచనై ఆపెతోడఁ బెనఁగులాడ ననేవు
మలసినమేనఁ జెమట యేడది
తలపుఁలోన విరహతాపము బొంద ననేవు
నెలకొన్నవిట్టూరుపు నీకు నేడదే ॥వద్దు॥

తక్కనవారిపొందులు తలఁచ నని యాడేవు
చెక్కుచేతితోడ యీ చింత యాడదే
వెక్కసెంచి యెవ్వరికి వలవ నని చెప్పేవు
చిక్కని నవ్వులతోడ సిగ్గు లేడవి ॥వద్దు॥

రట్టుగాఁ బెరవతి నెలుఁగ నని పలికేవు
గట్టిగా నీ మొగముకళ లేడవి
యిట్టె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
రెట్టియైన నీ మేని రేఖ లేడవి ॥వద్దు॥ 211

16.వ రేకు ఆహిరి.

చెలులాల విభునికిఁ జెప్పరే బుద్ధి
యెలమి మీ రిందరు నన్నేల బాదించేరే ॥చెలు॥

కల్లనిదురలు వోఁగా కాఁగిలించుకొందురటే
మల్లాడఁగా మోవిచవి మునిపినటే
వుల్లాసము లేకుండఁగా వాడిపట్టి
యెల్లవారుఁ గూడి యివ్వ డేల బోదించేరే ॥చెలులాల॥

బొమ్మల జంకించఁగాను వూఁచి విన్నవింతురటే
యిమ్ముఁ బెనఁగఁగా నీడ నిత్తురటవే
కమ్మి చప్పఁగాఁ జాడఁగా కానుక లిచ్చిందురటే
యిమ్ముల నన్నిందుకుఁగా యేల బోదించేరే ॥చెలులాల॥

నగ్గి నవ్వకుండగానుఁ నరవ మాడుదురటే
సిగ్గునఁ దప్పించుకోఁగా చే చాఁతురటే
అగ్గమై శ్రీవేంకటేశుఁ డితఁడే యిదె కూడె
మొగ్గు లేదు యింకా మరి యేల బోదించేరే ॥చెలులాల॥ 212

సిగ్గులు పడుతా నాచెంగట నుండినదీవు
  యెగ్గులేవి నా మాటల కియ్యకోవేవా
అగ్గమై శ్రీవేంకటేశ అంతలో నన్నేలితివి
  వొగ్గిన చేతుల కెల్లా వొడి గట్టేవా ॥అయతే॥ 22

సామంతం

నిన్ను నిందుకుఁగా నట్టే నేరము లెంచఁగ నేల
  మన్నించి నీ విదియైనా మానవఁగా రాదుగా ॥నం

పూరకే నన్నెల్లక నీ వుండినా నీ యాలి నని
  పేరు చెప్పఁ గద్దుగా నేఁ బ్రేమతోడను
తేరకొన నీవు నాదిక్కు చూడకుండినాను
  దూరాన నిన్నుఁ జూచి సంతోసించ గద్దుగా ॥నిన

మాని నీవు నముకాన మాటలాడకుండినాను
  నీమల నీ చరితలు నిందుఁగా నేను
చే నంటి పాదాలు పేద పేయ నియ్యకుండినాను
  దానికి నా మనములోఁ దలపోయఁ గద్దుగా ॥నిన

గట్టిగా నే మొక్కితేను కరుణించకున్నా నీవు
  గట్టినతాళి నామెడ గద్దుగా నాకు
యిట్టె శ్రీవేంకటేశ యేలితి వింతలో నన్ను
  యెట్టయినా జట్టిరిక మెప్పుడునుఁ గద్దుగా ॥నిన్ను॥ 2

9. వ రేకు బౌళి

ఆమనినాయకురాలి అలమేలుఁ దెండ్లాడి
  నికనిక నవ్వని నిందు గదమ్మా ॥

మనువన్నెచీర బలుతాలిగాఁ గట్టె
  నమురాకుదండ తలపై మట్టె
మొనలిమొకముపాన్పులు పెవులముఁ బెట్టె
  నికనిక నవ్వని నీడు గదమ్మా

వాఁడిబిల్లకత్తి వలచేతఁ బరిజించి
పోఁడిమి బాలడసంకుపోఁచి వాడించి(?)
ఆఁడుదానిపేరి మచ్చ అరుతనే వవరించి
వేఁడిన వరము లిచ్చీ వీఁడు గదమ్మా ॥లకిమి॥

కావరపుపెనుఁబాము గట్టుమీఁద నెక్కి
కావిరెక్కబొల్లిపిట్టఁ గైకొని యెక్కి
శ్రీవేంకటేశుఁడు సేనవెట్టి కూడెను
వేవేలు వేపాలవాఁడు వీఁడు గదమ్మా ॥లకిమి॥ 230

పాళంగనాట

వాడివట్టే వేమోయి వో బావ యింత
వడిగా మాతో నవ్వవలెఁగా వో బావ ॥పల్లవి॥

వొద్దఁ గూచుండే వేమోయి వో బావ నీ
వుద్దండాలు మానవుగా వో బావ
వొద్దు సుమీ జాణతనా లో బావ నీ
సుద్దు లెల్లా విని విని చొక్కితి నో బావ ॥వాడి॥

వొల్లనే లోనికి వచ్చి వో బావ నా
వుల్ల మెల్లఁ గరఁగించేవు వో బావ
వొల్ల ననరాదు పొందులో బావ
వెల్లివిరేల సేసేవు వేడుక లో బావ ॥వాడి॥

వుట్టిపడి వ న్నెలితి వో బావ యింత
వొట్టు వెట్టిన మానవు వో బావ
వుట్టి కెక్కె నీ పెగ్గలు వో బావ యిక
గట్టియాయ ప్రేమ శ్రీవేంకటగిరిబావా ॥ ॥వాడి॥ 231

దేసాళి

వొద్దివా రెల్లా పాడి తిప్పేర్చుదురా మున
వొద్దిక నీ వెంటగా తిప్పేర్చుదురా ॥పల్లవి॥

పాములు మాతోడనా సంకరుషణా
జాము జాము కొకపరి సంకరుషణా
స్వామివి శ్రీవేంకటాద్రి సంకరుషణా
సామాః నన్నుఁ గూడితి సంకరుషణా ॥పాదించి॥ 2

40. వ రేకు నాదరామక్రియ

చిత్తములో రమణుఁడు చింతించీఁ జామ్మీ
యిత్తలఁ దనపై భక్తి యీడేర్చ నవే ॥పల్ల

వొగిఁ జల్లగాలిఁ దన వూర్పుగా భావింతు
నగవుగాఁ దలఁతు చిన్నారివెన్నెలా
చిగురాకుఁ జూచి మోవిచెలువుగాఁ జింతింతు
మొగుల నా విరహము నొప్పించ దనవే ॥చిత్త

కలువలఁ గవి తనకన్నులుగా విచారింతు
అలికులములు నెరులని నమ్మదు
చెలరేఁగి తామెరలు చేతు లవి నొడుగుదు
బలు విరహము నన్ను బడలించ దనవే ॥చిత్త

పోలి మెఱుఁగులు తనసొంపుగళ లవి యెంతు
ఆలించి వాప్రాణము తా నని పోల్తును
యీలీల శ్రీవేంకటేశుఁ డే నలమేల్మంగను
యేలేఁ దొంటివిరహము యేమిఁ జేయ దనవే ॥చిత్తము॥ 2

భైర..

విన్నప మేమిఁ జేయకు విభుఁడు తానే యెఱఁగి
తన్నుఁ దానే యీడకు రాఁదలఁపయ్యీఁగాని ॥పల్ల

జవ్వ నిమ్మపండ్లు సరిఁ గాను కియ్యవే
అవి నాచన్నులఁ బోలు నని తలఁపయ్యీ గాని
తిపురుచు విటు జంటితేనె గాను కియ్యవే
తనిసి నామోవితీపు తలఁపయ్యీఁ గాని ॥విన్న

అతనిఁ బిలువఁ బోతే యంగన నీ మోవి పొక్కె
వెతల నీ కది యెంత వేఁడో కాని
అతనికి వూవు లంప నవే నీ మీఁజేయినాఁటె
అతఁడే గతుల నీచే నందుకొనెనో ॥మెర

గందము నీ వియ్యఁ బోతే కాఁక నీ మై చెమరించె
యిందు నీవేళ గుణము యెట్టిదో కాని
కందువ వీడె మంపితే కన్నుల నీకుఁ గెం పెక్కె
అందు నిందు వాము లెక్క ఆయ మెట్టు దాఁకెనో ॥మెర

తోవ కెదురంపితేను తొయ్యలి నీ కొప్పు వీడె
చేవదేర నాత డేమి సేసెనో కాని
శ్రీవేంకటేశ్వరుఁడు చేరి యిదె నన్నుఁ గూడె
భావములు నీయంద బయలాయఁ గాని ॥మెరసి॥ 2

**43వ రేకు** సామంతం

తా నేమి సేసునే తనవోజ లింతే కాక
నే నే వలచినదాననేఁ దన్ను దూరేనా ॥పల్ల

వుప్పతించి యాఁటదాని వొలిసీ నోల్లనివాఁడు
చప్పఁగా మాటలాడి సాదించును
చిప్పిలఁగ నిమ్మపండు చేతికిఁ గాను కిచ్చితే
చొప్పులెత్తి పులుసంటా సోదించవచ్చును ॥తానే

గక్కనఁ జేతికి లోనుగావియట్టె రమణుఁడు
తక్కి వట్టివలపులు తప్పించును
చిక్కించుకొని యుప్పటిచేతికి వీడె మిచ్చితే
కక్కసించి యంతలోనె కార మాయ ననును ॥తానే

జాటుఁదనములవాఁడు సుదతులు నవ్వితేను
పాటించి యారజమని పచ్చిసేసును
యీటున శ్రీవేంకటేశుఁ డితఁడే నన్నుఁ గూడె
గాటపు నామోవితేనె కడుఁ దీపు లనును ॥తానేమి॥ 2

నాదరామక్రియ

ఏమయ్యా నా సేవ లెప్పు యీడేరినా
ఆముకొన్న నీ తలఁపు లానతియ్యవయ్యా ॥పల్ల

విద్దిరించవలె నంటా నేఁ బాదము లొత్తితే
సుద్దు లేమి యడిగేవు పొరిది నీవు
వొద్దిక నల పారఁగ మెయ్యు వే విసరితే
కొద్దిమీఱఁ జెమటలు కురిసేవు నీవు ॥ఏమయ్యా

యెత్తుగా బటువుబిల్ల లిరువంకలాఁ బెట్టితే
హత్తి చన్ను లంటె వప్పటి నీవు
బత్తితోఁ బచ్చడము నీపై విండాఁ గప్పితే
మొత్తమి నేల నవ్వేవు మునుఁగులో నీవు ॥ఏమయ్యా

చేరి రంతుసేయకుండా చెలుల రానీకుండితే
ఆరయఁ గాఁగిలించేవు అంతలో నీవు
యీరీతి శ్రీవేంకటేశ యేలితివి నన్ను విట్టె
కోరికె లింపొందెఁ దొల్లే కూడవద్దా నీవు ॥ఏమయ్యా॥ 262

శంకరాభరణం

ముయికి ము యీాయ విదే ముచ్చట లిద్దరికిని
నయముల మీా యెడకు నవ్వు లేమి నవ్వము ॥పల్లవి॥

చింతాజలధిలోన చెలి నవళించె నాడ
పంతమునఁ బాలవెల్లిఁ బవ్వళించితివి నీవు
వంతునకు వంతాయ వగవఁగాఁ బని లేదు
యెంత కెంత యిఁక మీాతో యెడమాట లాడము ॥ముయికి॥

విరహానలములోన వెందికి విరవాయ
అరిది రవిమండల మదే నీకు విరవాయ
సరికి సరి యీాయ మిమ్ము సాధింపఁ బనిలేదు
తరమిడి నిక మిమ్ము తగుఁ దగ దనము ॥ముయికి॥

యేకతంబునఁ గూడి యిద్దరము నొకరొకరు
జోక నెమ్మోము లటు చూచి చూచి
వాకుచ్చి గుఱిదాఁక వలపు పైఁ జల్లినను
కైకొనుచు లోలోనె కరఁగఁగవలెరా ||మనసు||

బుజముపైఁ జేయి వేసి పొంచి మర్మము లంటి
గజరుఁగోరికలచేఁ గరఁగి కరఁగి
భజనఁ గొనగోరఁబై పైఁ గొప్పఁ గడు దువ్వి
గుజగుజలఁ దుదమాట గొణఁగఁగవలెరా ||మనసు||

చెలఁగి విజనగరవు సింగారవనములో
వెలయుఁ గోనేటి శ్రీవేంకటేశ
కొలఁది మీరినవేడ్కఁ గూడితివి యిద్దరము
యిల మీఁద మనభాగ్య మెంచంగవలెరా ||మనసు|| 343

సామంతం

ఆకెనేపో నే నడిగే నందరిలోన
యేకతాన నిన్ను భ్రమయించెఁగా విభుఁడా ||పల్లవి||

సారెఁ దురుముకచేతఁ జక్కఁ బెట్టుకొంటానే
వోరగండ్లనే చూచె నొకలేమ
గీరుఁ దిరుమణి గోరఁ గెరలి దిద్దుకొంటానే
ఆరయ నీతో మాటలాడెఁగా విభుఁడా ||ఆకెనే||

చెచ్చెర నుద్దాలు మెట్టి చేలిపై నొరగుకొని
అచ్చనాడె నిమ్మపండ్లు ఆ యింతి
కుచ్చుముత్యాలపయ్యదకొంగు ముంజేతఁ జుట్టుక
వెచ్చనూరుపుల నిన్ను వినరెఁగా విభుఁడా ||ఆకెనే||

అడపవెలు లిచ్చేటి ఆకు చేత నందుకొంటా
వెడవెడగా నవ్వె వెలఁది నీతో
నడుమ శ్రీవేంకటేశ ననుఁ గూడితివి యీడ
మెడిగించ నా పేరు మెచ్చెఁగా విభుఁడా ||ఆకెనే|| 344

నవ్వు వెంత నే నెంత నాలిసేసి సాదించి
పువ్వు లెల్లా వాండ్లంటాఁ బూఁచి వేసేవు
రవ్వల నీకు వలస్తే రాత్రి పగలు సేతువు
దవ్వుల నెవ్వతెకైనా దండము వెట్టుదువు ॥జారా॥

వల మేది పల మేది చనవులే మన వంటా
చలి *గొనఁగాఁ గలువలు సారెఁ జల్లేవు
అలమి శ్రీవేంకటేశ అట్టే నన్నుఁ గూడితివి
నెలవై నీ కితవైతే నీవే నే నవుదువూ ॥జారా॥ 369

దేసాళం

నీ చేతిలో *వార మిదే నిలువఁగ నిలిచితి మింతే
చూచేటిచూపులవాండ్ల సో కించకు వయ్యా ॥పల్లవి॥

పిడికెఁడు నడుమున నడఁగుచు బెరసేటివారము నే మిదె
కొడిదెఁడు గన్నులవారము కోపం బేడదయ్యా
బెడిదపు నీ సుద్దులకే పెంచితి మిదె మా వీనులు
బడలిక దోఁచి మము నిఁక బడలించకు వయ్యా ॥నీచేతి॥

జాట్టెఁడు పాదంబులనే సొంపగు మా నడవ ల్లివె
పట్టెఁడు గుచములవారము పంతం బేడదయ్యా
నెట్టన శిరసుఁన బెంచితిని మోహము నా తురుమున
నట్టనడుమ నూరక నను నవ్వించకు వయ్యా ॥నీచేతి॥

నందిటిలోపలనే నీ సరసపు కాఁగిటివారము
జందెపుఁ బయ్యెద దొలఁగెను చల మిఁక నేడదయ్యా
యిందునే శ్రీవేంకటేశ్వర యిటు నను గూడితి విదివో
కెందమ్మిచేతుల సారెకు గిలిగించకు వయ్యా ॥నీచేతి॥ 370

సామంతం

తా నేడ నే నేడ తడవి నన్ను
నానఁబెట్టి వట్టిమాట నయగారి గదవే ॥పల్లవి॥

* రే.పా. గొంగా  వాగంబిదె

85వ రేకు రామక్రియ

నీ వేళ దాచేవు నాకు నే నెఱుఁగనా
ఆవేళనే వేగువెట్టు కండనే* ఉన్నదానను ॥పల్లవి॥

వేగి లేచి నిన్నుఁ జూచి వీడెము చేతి కిచ్చి
చేగలై రాత్రి రతి చెప్పి చెప్పి నవ్వి
సోగకన్నుల నిద్దుర చోఁపె నిను నా పె లేపి
ఆగడాలు సేసే యప్పు డండనే ఉన్నదానను ॥నీవేళ॥

చేతఁ దట్టి నిన్ను లేపి చెమట లెల్లాఁ దుడిచి
ఘాతల నీ మర్మములు కడుఁ దడవి
కాతరాన నిన్ను నాపె కౌఁగిలించుకొన్నపుడు
ఆతలి కంబమే మాటు అండనే వున్నదానను ॥నీవేళ॥

దండె మీఁటి పాట పాడి తరుణి నిన్ను లేపి
నిండుఁగూరిముల నాపె నిన్నుఁ గూడెను
అండనే శ్రీవేంకటేశ అట్టె నన్నుఁ గూడితివి
ఉండుకొని యిప్పు డూని యండనే వున్నదానను ॥నీవేళ॥ 387

శంకరాభరణం

నీకుఁ బోదు నాకుఁ బోదు నీ వెట్టు సేసినా జేంు
సాకిరివంటిది నా జవ్వన మిందుకును ॥పల్లవి॥

చిగురువంటిది నా చిత్త మిదె నీమీఁదఁ
దగిలి విడువదు నీ తగురూపు
తగరువంటిది నా తనువు నీ మీఁద మోఁద
అగడుసేయుదు నీ యాయాలు దాకీని ॥నీకు॥

చ్చునవంటిది నా పలుకు నీ యెడకును
అచ్చమై మాదఁ జూడఁగ నందమై యుండు
నిచ్చెనల వంటివి నా నిండుఁగోరికలు నీకు
హెచ్చినవలపు తల కెక్కఁ జేసె యిందుకు ॥నీకు॥

*రే.ప. ఉంద్దానను

మించి నాకన్నులు నీమీఁదనే వుండుఁ గాని
అంచు మోచి నీకన్నులు ఆపెమీఁదినే
కొంచక శ్రీవేంకటేశ కూడితి నే నిన్ను నీవు
యెంచి యాపెఁ గూడితివి యిద్దరు మావారే ॥మంచి॥ 402

దేసాళం

ఎంతకు వచ్చెఁ బనులు యిదేమయ్యా
వంతువాసి నవతులవారము గామా ॥పల్లవి॥

వలి దీర నాపె నీవు సరసము లాడఁగాను
నిలిచి కొలువు సేయ నేమా నీకు
అలిగి యెదురు మంచాలందు మీ రెక్కుకుండఁగా
నెలవై వంది మాటాడ నేమా నీకు ॥ఎంతకు॥

పువ్వులచెండువ మీరు వూఁచి వేట్లాడఁ గాను
నివ్వటిల్ల నందియ్య నేమా నీకు
రవ్వగా జాదము లాడి రతిఁ దిట్లాడఁ గాను
నెవ్వగ దీర మానుప నేమా నీకు ఎంతకు॥

యెమ్మెల వంతవులు మీ రిద్దరును నాడుకోఁగా
నెమ్మది సాకిరి విన నేమా నీకు
కొమ్మను శ్రీవేంకటేశ కూడినవెనకఁ గూడి
నిమ్మపం డిచ్చి మొక్క నేమా నీకు ॥ఎంతకు॥ 403

సామంతం

జేరి జోకొట్టుచు మాతోఁ బెనఁగే వప్పటి నీవు
నేరిచినంతా మాతో నేరుపుదువు గాక ॥పల్లవి॥

అట్టె నీ వేమి సేసినా నడ్డమాడేనా నీకు
వట్టి యానలు వెట్టుకో వద్దంటేఁ గాక
మట్టు మీరిన దొరవు మాకేల యింత వెఱవ
వట్టిన చలముతోనే బతుకుదువు గాకా ॥జేరి॥

నిండినా ప్రేమ నీమీఁద నెట్టిదో
అండనే కాని యవ్వలఁ బాయఁడు
పండిన పంట పాయవువిభుని
మెండునాఁ గూడి మెప్పించుమీ ॥మానిని॥

చిన్నెకాఁ డిట్టె శ్రీవేంకటేశ్వరుఁ
డున్నకాంతల నొల్లఁడు వీఁడివో
నిన్నె కాఁగిట నించెను నీలి
వన్నెకానిని వదలకుమీ ॥మానిని॥ 439

ముఖారి

విఱిగినట్టిబండివారు వెళ్ళివారు గాక నీ
వెఱఁగి సతము చేసుకొంటి వేమి సేతువే ॥పల్లవి॥

పొలఁతి నీవు అతనిఁ బిలువఁబోయినట్టిపొద్దు లేద
నిలువుఁ జెమటతోడి యలపు నీ కిదేడదే
వెలుఁగుచేను మేసినట్టివిధము దోఁచె నీయందు
అలసి సొలసి నిన్ను నింక నాడ నేఁటికే ॥విఱిగి॥

యింతి నేను విరహమునను యెదురుచూచు టేడ నీవు
వింతపులకగముల విఱ్ఱవీఁగు టేఁటిదే
కంతుసంచకారులోనఁ గల్లఁ దోఁచెనీయందు
మంతనమున నీతోడిమాట లేఁటికే ॥విఱిగి॥

వనిత శ్రీవేంకటేశ్వరుఁడు దానె నన్నుఁ గూడె
చనవి మనవి నతనిని సన్న లేఁటికే
తనరి పేఁపు గానరాఁగాఁదా గినట్టి చందమాయ
వెనక నాకుఁ బ్రియము చెప్పి వేఁడ నేటికే ॥విఱిగి॥ 440

సామంతం

నేటనే తెలుసునో నీచందము మాకు
నాటినారు గాన రైతి నవ్వుల నీచందము ॥పల్లవి॥

నీలవర్ణు డటు గాన నించినపులుగువేళ
తాలిచేందుకు భరణి తానై వున్నాఁడు
అలరి శ్రీవేంకటేశుఁ డలమేలుమంగమెడ
తాళిగఁ గట్టుక లోలో దక్కియున్నాఁ డితఁడూ ॥అన్ని॥ 490

92వ రేకు సామంతం

నిన్నుఁ జూచి వెంగేలు నే నాడఁజామ్మా
విన్న కన్న మాటలకే వేరొకతె యాడేను ॥పల్లవి॥

వన్నీట మజ్జనమాడి పైపై తడిమా ర్చొత్తి
వున్నతి నీవు నిలుచుండఁగాఁ జూచి
మున్నే నీ నెవ్వతెనో ముట్టుదానిఁ బొందివచ్చి
విన్నాణాలు చూపేవంటా వేరొకతె నవ్వెను ॥నిన్ను॥

కప్పురధూళిమేన కడు నిండా మెత్తుకొని
చిప్పిలఁ దెల్లనిరూపై చెలువొందఁగా
చొప్పున వెన్నముచ్చిమి పోకె నిక్కె మచ్చెమంటా
విప్పుచు నీ కొంగు వట్టి వేరొకతె దీసెను ॥నిన్ను॥

వొట్టుక పులుగు పూసి పురాన నలమేల్మంగ
గట్టుక శ్రీవేంకటేశ కడు మించఁగా
యిట్టె నీ కటితప్పే పే సిటు నల్లనైతి వంటా
వెట్టికి నీ వా పొందులు వేరొకతె మెచ్చెను ॥నిన్ను॥ 491

ముఖారి

పెద్దొకచాయలవాఁడు పురుషోత్తముఁ డితఁడు
కొద్దిలేని మెఱుఁగులే కుప్పయైన ట్టాయనూ ॥పల్లవి॥

చక్కని దేవుఁ డదే జంకములాడఁగాను
వెక్కసపు తిరుమేన వెల్లులాయను
చొక్కపు గోపికలెల్లాఁ జూచినతేటలమావు
తక్కక యీతనిమేన దైవారిన ట్టాయ ॥పెద్దొక॥

పయ్యదలోనివే భారపుగుబ్బలు
తియ్యవిలుతు దళ దిబ్బెములు
నెయ్యమిఁ జొడికినని కల్ల నిజము
తియ్యడ నిన్నియు నేర్పడుఁబో ||ఎవ్వరి||

అట్టడి నీవు డాఅడి నా యారిది
పట్టరాని బలుపాముదివో
యిట్టె యితరము లెఱుఁగ ననుచు నా
కట్టిక ముట్టినఁ గందమువో ||ఎవ్వరి||

శ్రీవేంకటపతి సిరుల నీవిముడి
చేవలనే వేసిన ముడి యీ
యీవలఁ గూడుచు నెత్తుతి వీఁక నా
భావములో నిజపట్టితిఁబో ||ఎవ్వరి|| 515

ఆహిరి

సారెకు మగనాలి సంగార మిది అట్టు చందమామా, నీవు
చేరి దగ్గరితే చీఁకటితప్పును చందమామా ||పల్లవి||

సందెకాడ నీ చాయలు చూపేవు చందమామా, భూమి
నిందలు గట్టేరు నిన్నుఁ జూచితేను చందమామా
విందుల నీ రాక వెల్లివిరాయను చందమామా, నీవు
ముందు నానాటికి మోసపోకువయ్య చందమామా ||సారెకు||

సరి నేల నీ మేను చంద్రవంక లాయ చందమామా, నీ
తిరిగే తిమ్మట లెల్లా దిక్కుల కెక్కెను చందమామా
వెరవున నీ వాకె వేసుఁజక్క శ్రైరి చందమామా, నీ
యిరవు కొండమీఁది యిక్కువ నుండ వో చందమామా ||సారెకు||

కళలైన నీ మోము కందువాడ నేల చందమామా, మా వా
రలిగి నిన్నొకటి పదారుగఁ జెప్పేరు చందమామా
పొలుపు నీ భావము పులు సరయుఁగఁ జిక్కె చందమామా, నిన్ను
నిలువునఁ బట్టిచ్చే సిటిలోపలిచొప్పు చందమామా ||సారెకు

కన్నవారిమానములు గముగొన్న చూపులనే
సన్ని సన్నుఁ జూడకురా సచ్చిరోఁతలు
యిన్నిటా నీ కితవైతే నివి యింకఁ గొలనిలో
కన్నెలకు నీకుఁ దగుఁగాకరి యీ పనులు ॥సారె॥

సంగతి నెంగిలిమోవి చవిగొన్న నీ నోట
అంగవించి మాతో మాటలాడకువయ్యా
వెంగలి యీపను లెల్ల వేడుకైతే నల్లనాటి
అంగడి కుబ్జకు నీకు నమరు నీచేఁతలు ॥సారె॥

అందరివలెనే గోర వంటకుర నీవు నన్ను
విందవై కూడితివి శ్రీవేంకటేశుఁడ
కెందమ్మిరేకులలోవిగిరలు రుకుమిణిచే
నందుకొన్న యీ నీకు నాకెకునే తగుమా ॥సారె॥ 520

97 వ రేకు సామంతం

ఏమి సేతు నెంత సేసే నిదేమే వీఁడు
నామోము వంచుకొని నవ్వుతా నుందావనే ॥పల్లవి॥

జవ్వనముమీఁదుకట్టి జాణతనే నోమఁగాను
యెవ్వఁడే వీఁడు నామోవి యెంగిలి సేసెని
యివ్వల నా మొకమోట మేమీ నవఁజాల కిట్టె
నివ్వెఱఁగువడి యీడ నిలుచున్నదాననే ॥ఏమి॥

నిక్కఁగుచగిరులను నిండు బోనాలు వోయఁగ
యిక్కువ లంటుకొని వేఁడెవ్వఁడే వీఁడు
యెక్కువ కళలు సోఁకి యిచ్చకము మానలేక
చెక్కుటచేతితోడ సిగ్గున నుందావనే ॥ఏమి॥

సింగారము మేనఁ బూని చేరి తపము సేయఁగ
నంగవించి చెట్టవట్టే నదేమే వీఁడు
యింగితపు శ్రీవేంకటేశుఁడే వీఁ డనఁగాను
చెంగటనే సంతసించి చెలువై యున్నదానను ॥ఏమి॥ 521

ఆడుదుఁబో వెంగెము లాతని మొగము చూచి
ఆడలేఁ బో వానిచిత్త మది నొచ్చుఁగా
కూడుదునో పానుపుపై కొంగువట్టి తీసతని
కూడితే నామతిలోనిగుట్టు గనుఁగా ॥ఏ

అలుగుదునో నేను అతఁడు పైకొని రాఁగా
అలుగఁబో వానిఆయము పోఁకుఁగా
పిలుతునో అతని పేరుకొని నే నిట్టె
పిలిచితే నాలోని బీరమెల్లాఁ బోవుఁగా ॥ఏ

చిమ్ముదునో కొనగోర శ్రీవేంకటేశ్వరుని
చిమ్మలేఁబో అతనిమై చిల్లులౌఁగా
వుమ్మడి నూరకుందునో వుడివోని రతులలో
ఉమ్మగిరి యట్లయితే వోటమి పైఁ బడుఁగా ॥ఏమి॥ 53

రామక్రియ

అంపఁగల వెల్లా నంపె నతనిరాకకుఁ జెలి
చెంపజాఱుఁదురుముల చిఱునవ్వు లంపె ॥పల్ల

కాంత దనరమణునికడకుఁ జెలియ నంపె
వింతకనుచూపులు వెంటనే యంపె
మంతనాన నెదురుగా మనోరథము లంపె
పంతపుఁ గన్నీట యర్ఘ్యపాద్యము లంపె ॥అం

పిలిచి తెమ్మని పతిపేరిట లేఖ లంపె
వెలిఁ దనయడుగులు వెంటనే యంపె
వెలవయి వేగిరాన నిట్టూర్పుగాలి నంపె
అలర నాందోళపు టందలము లంపె ॥అం

కాఁగిటికిఁ గరములఁ గైకోలు వీడె మంపె
వీఁగిన గోరిచంద్రుల వెంటనే యంపె
రాఁగి శ్రీవేంకటపతి రతిఁ గూడి యీ చెలి
లోఁగిన సిగ్గుల వెల్లా లోలోనే యంపె ॥అంపె॥ 53

రామక్రియ

ఇంతి నీపై మోహ మెటువంటిదో కాని
  కాంతుఁడవు నీ మనసు గరఁగించె నిపుడు ॥పల్లవి॥

మదలి ని న్నల్లార్చి చూచె నొకచూపు
  అదనఁ దేలించి చూచె నది యొకచూపు
  పుదుటు నాటఁగఁ జూచె నొరసి నొకచూపు
  వెదచల్లి చూచె నొకతి వేగిరపుచూపు ॥ఇంతి॥

సొగసి నిను జంకించి చూచె నొకచూపు
  అగలించి చూచె నొక అందపుఁజూపు
  తగిలి వెంటనే గోర్పి(?)తగఁ జూచె నొక చూపు
  జిగిదీర సొలసి చూచెను వొక్కచూపు ॥ఇంతి॥

సొరిదిఁ దోరణముగాఁ జూచె నొకచూపు
  అరమోడ్చి చూచెనొక అనువగుఁజూపు
  సొరిది నూరక కులికి చూచె నొకచూపు
  సిరులపైఁ బార నటు చిమ్మె నొకచూపు ॥ఇంతి॥

చొనిపి నినుఁ జొట్టుగాఁ జూచె నొక చూపు
  చెనకి మగిడించి చూచె నొకచూపు
  జానిగి సిగ్గున వంచి చూచె నొకచూపు
  పెనఁగుచునే మిగుల జళిపించె నొకచూపు ॥ఇంతి॥

చొక్కముగ మగిడించి చూచె నొకచూపు
  లెక్కించి మై నివాళించె నొకచూపు
  ఇక్కువల శ్రీవేంకటేశుకౌఁగిటఁ గూడి
  కక్కసపుఁ దమకములఁ గదిసె నొకచూపు ॥ఇంతి॥ 536

శ్రీరాగం

వేఁడే పెండ్లివేళ నేఁడే నాగవల్లి
  ఆడుమ సోబానఁ బాడు మనరే చెలులూ ॥పల్లవి॥

నడుమ నొకదినము చిన్నాణమున( బొందు చెప్పె
దిడువు(గుచముల నొక్కదినము చెప్పె
తొడరి కొనగోరికాంతుల నొకదినము చెప్పె(
గడు(జెలియ పతి కిట్లు( గాంమే జరపె ॥దిన॥

గమనముల నొకదినము కలయుపొ ద్దాగించె
అమర నిదే శ్రీవేంకటాధిపునకు
నమరతుల సరసముల సకలరతిబంధముల
కమలముఖి యీతనికి( గందువలే తెలిపె ॥దిన॥ 542

ఆహిరి

సేసే దే మిక మన మిటు చెలియకు నుపచారంబులు
సేసల రమణునిచిత్తమే *శేఖర మి(క నేమే ॥పల్లవి॥

కప్పుర మిచ్చిన నంటదు కామిని దన మదవాగ్నుల
నిప్పులమీ(దట( గప్పిన నిగురదే యంటాను
పుప్పొడిచల్లిన నురికి పువ్విలుతుని వెడదాడికి
వుప్పర మెగసి దుమ్మసి వో చెలి యిది యేమే ॥సేసే॥

కాంతకు కస్తురి యిచ్చిన కల(గి తనమది ముంచిన
చింతల చీ(కటి లోపలి పిలు గిది యంటాను
వింతగు వెలివము గప్పిన వేపవివెన్నెలమురుగులు
పొంతట పై( గప్పె ననము పొగిలి విది యేమే ॥సేసే॥

చందన మిచ్చిన నొల్లదు సతి యిటు వలపుల నూ(దిన
మందులు ముద్దగ( జేసిన మాయ లి వంటాను
యిందునే శ్రీవేంకటపతి యీసతి నింతట( గూడ(గ
ముందును వెనకయు( దెలిసెను మోహం బిది యేమే ॥సేసే॥543

రే. ప్రా. * శేకర

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసం |
|---|---|---|
| అన్నిసింగారాలకు దా | ముఖారి | 4 |
| అన్ని సింగారాలు నీకు | సామంతం | 3 |
| అప్పటి వాకు మోహించే | హిజ్జిజి | 1 |
| అప్పటినుండి మనసు | కాంబోది | 3 |
| అప్పటి లేదని బొంకే | లలిత | 3 |
| అప్పటి సరసాలాడే | శంకరాభరణం | |
| అప్పుడు నేనెంత గబ్బి | శంకరాభరణం | 4 |
| అప్పుడేమీ ననకుమీ | భైరవి | 2 |
| అమ్మేధొకటియును | పాడి | 2 |
| అయినప్పుడయ్యాఁగాని | శంకరాభరణం | |
| అయ్యోమంచి తగవరు | ఆహిరి | |
| అయ్యో యింకానేలే | నాదరామక్రియ | |
| అలవిమీఱినజాణ | శ్రీరాగం | 5 |
| అవతారమందె నిదె | సాళంగనాట | [illegible] |
| ఆకె నే పోనే నడిగే | సామంతం | 3 |
| ఆఁటదాని బదుకింత | వరాళి | |
| ఆఁటదాని యూసోదాన | హిందోళవసంతం | [illegible] |
| ఆడకే విచ్చేయు మనె | ఆహిరి | [illegible] |
| ఆడఁగలమాట లెల్లా | రామక్రియ | [illegible] |
| ఆడనుండేమి తగవు | కాంబోది | |
| ఆడువారు కడుఁగోపు | పాడి | |
| ఆతఁడంపిననే గాక | కొండమలహరి | |
| ఆతనిచిత్తమెఱిఁగి | వరాళి | |
| ఆతని నన్ను నన్నేట్ట | ముఖారి | |
| ఆతనిపై పరాకే | సామంతం | |
| ఆతని మాటకు [illegible] | భైరవి | |
| ఆదిమ లక్ష్మి యితనికి | గౌళ | |
| ఆన లేల [illegible] కానే | సామంతం | |
| ఆపాటి కాపాటి అంతే | నాదరామక్రియ | |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన |
|---|---|---|
| ఇల్లాలిఁగనక నీ | లలిత | 2 |
| ఇవిగొన్ని నగుఁబాట్లే | శంకరాభరణం | 4 |
| ఈకె నేలపొమ్మనేవు | వరాళి | 2 |
| ఈ చనవు లీ వలవు | పాడి | |
| ఈ దేవదేవుని | రామక్రియ | 5 |
| ఈ పాటికి పాటియెంత | శంకరాభరణం | |
| ఈపె తోడి సాటికి | పాడి | |
| ఈ రీతిఁదతి గొనెను | కేదారగౌళ | 1 |
| ఈ రీతి రాముఁడు | రామక్రియ | 3 |
| ఈ రీతి వలపులోక | ఆహిరి | 5 |
| ఈ వనితవాఁడవో నీ | గౌళ | 4 |
| ఉంగరము సీతవొద్ది | లలిత | 4 |
| ఊడిగపు చెలులార | పాడి | 5 |
| ఊరకున్న వా . కేల | సామంతం | 3 |
| ఎంచిచూడవై తిగాక | బౌళి | 4 |
| ఎంతకు వచ్చెఁబనులు | దేసాళం | 4 |
| ఎంత గట్టువాయవే | పాడి | 1 |
| ఎంత చనవరియైన | ఆహిరి | 2 |
| ఎంత చనవరో కాని | సామంతం | |
| ఎంతటి వివేకులైనా | సాళంగం | 2 |
| ఎంత తమకపడేవు | ముఖారి | 4 |
| ఎంత తమకమో | సౌరాష్ట్రం | 1 |
| ఎంత నేరువరి యీపె | బౌళి | 1 |
| ఎంతలేదు తనసుద్దు | ఆహిరి | 3 |
| ఎంతలేదు తలపోఁత | కేదారగౌళ | |
| ఎంతవేగిరకాఁడవు యేరా | ముఖారి | 3 |
| ఎంతవేగిరకా డవేమోయి | ముఖారి | 2 |
| ఎంతవేడుకో మోహ | పాడి | 3 |
| ఎంత వేసాలు సేసేవు | రామక్రియ | 2 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఒకటి కొకటెక్కుడు | ముఖారి | 393 |
| ఒకపరి కొకపరి | శ్రీరాగం | 485 |
| ఒక్కరీతి వుండినట్టె | ఆహిరి | 96 |
| ఒగ్గినామాట వినవే | భౌళి | 203 |
| ఒనట్టెనేమోయి | పాళంవాట | 231 |
| ఒడిద్దివారెల్లాసాక్షి | దేసాక్షి | 232 |
| ఒయ్యనచేరి పాదా | రామక్రియ | 39 |
| ఓపము నీతోఁ బెనఁగ | శంకరాభరణం | 39 |
| ఔనయ్య మరియడుగ | సామంతం | 10 |
| ఔనే యిది జాణతన | సామంతం | 20 |
| ఔరా నీవలెనే వంత | ఆహిరి | 36 |
| కంటేఁబోఁయీ చేఁత లెల్లా | ముఖారి | 41 |
| కంటిమి నీ గుణమెల్లా | కొండమలహరి | 4 |
| కంటే నుంకము నీకు | శంకరాభరణం | 35 |
| కటకటా యెటువంటి | శంకరాభరణం | 40 |
| కతకారి వయితివి | సామంతం | 34 |
| కన్నుల పండుగలు | మలహరి | 49 |
| కలకల నవ్వుతోడ | వరాళి | 38 |
| కలగంప వలపాయ | సామంత | 13 |
| కలలోన నీరూపే | ఆహిరి | 52 |
| కలికి అదివోకన్ను | భైరవి | 15 |
| కాంతగలవాఁడు | రామక్రియ | 29 |
| కాంత నీ కతమునవే | హిందోళం | 5 |
| కాంతలకుఁ బురుషుల | శంకరాభరణం | 5 |
| కాంతలాల కంటిరటే | ఆహిరి | 3 |
| కాంతునిఁ దప్పకచూచి | ముఖారి | |
| కాతరపు వాఁడవు గజరు | సామంతం | 1 |
| కానరాదా నీకు నాకు | శ్రీరాగం | 4 |
| కానీలేవే అందుకేమి | పాడి | 4 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసం |
|---|---|---|
| నిందలు వేసేవుగాక | సామంతం | 32 |
| నిక్కముగల్ల తోడ | భౌళి | 2 |
| నిక్కముగా నవ్వువచ్చీ | రామక్రియ | 16 |
| నిన్ననే పతి నినఁగూడె | సామంతం | 42 |
| నిన్నుఁ జూచి వెంగేలు | సామంతం | 49 |
| నిన్ను నిందుకుఁగా నట్టే | సామంతం | 22 |
| నిన్నుఁబాసియు నీపతి | వరాళి | 45 |
| నిప్పుల మీఁదటఁ దెచ్చి | శంకరాభరణం | |
| నీకాపె గావలె నొండె | సామంతం | 22 |
| నీకు నిచ్చకమాడ నేర్తు | రామక్రియ | 54 |
| నీకు నీకే చెప్పకోరా | సామంతం | 33 |
| నీకుఁబోదు నాకుఁబోదు | శంకరాభరణం | 38 |
| నీచేతిలో వారమిదే | దేసాళం | 37 |
| నీరమణుఁడిదె వచ్చీ | శ్రీరాగం | 25 |
| నీవల్లనే వచ్చెనివి | రామక్రియ | 14 |
| నీవుచల్లగాఁబతుకు | శంకరాభరణం | 4 |
| నీవు నాకెఁ గూడితేనే | సామంతం | 2 |
| నీవు సేసిన పనులే | సౌరాష్ట్రం | 1 |
| నీవెంత సేసినాను | సామంతం | 3 |
| నీవెఱుఁగవా వోయి | శంకరాభరణం | 1 |
| నీవేమి సేతువే నిన్నింత | నాదరామక్రియ | |
| నీవే యెఱుఁగుదువయ్యా | ఆహిరి | 1 |
| నీవేల దాఁచేవు నాకు | రామక్రియ | 3 |
| నెట్టన యీ మాటలకు | పాడి | 1 |
| నెఱజాణఁడవు నీవు | కాంబోది | 1 |
| నెఱజాణతనమైతే | శంకరాభరణం | 4 |
| నెలఁతఁ బాసి వుండలేను | వరాళి | |
| నెలఁత భాగ్యము గాక | శంకరాభరణం | 4 |
| నేగడించినవిగావు నీ | మేఁచభౌళి | |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| వచ్చునట పోవునట | ఆహిరి | 264 |
| వచ్చేనని రాకుందురా | శ్రీరాగం | 48 |
| వట్టియాఱడిఁబడేవు | హిజ్జిజి | 155 |
| వద్దని మాన్పవరమ్మ | కాంబోది | 336 |
| వద్దన్న మానవైతి | రామక్రియ | 310 |
| వద్దికి నేనిట్టే | ఆహిరి | 34 |
| వద్దువద్దు కొంతగుట్టు | రామక్రియ | 30 |
| వద్దువద్దు నీకేల | వరాళి | 35 |
| వద్దువద్దు మాతోను | రామక్రియ | 21 |
| వరుస నెఱఁగ నట్లా | ముఖారి | 16 |
| వలపు గొరబు సేయ | గుండక్రియ | 39 |
| వలవనేరుతుఁగాని | ముఖారి | |
| వలసి నోళ్లమిగాదు | నాదరామక్రియ | 54 |
| వలెఁగా యివి గొన్ని | శంకరాభరణం | 16 |
| వాకిటి రమణుఁడే | ముఖారి | |
| వాడవారి మెప్పించవలె | శ్రీరాగం | 20 |
| వాఁడే నీపతి వాఁడే | కన్నడబంగాళం | 12 |
| వావిలేని దానవా | సామంతం | 44 |
| వింతవింత మాటలివి | వరాళి | 17 |
| వినవే చెలియ నేఁడు | ఆహిరి | 38 |
| విన్నదాఁకా వేగిర | బౌళి | 50 |
| విన్నపమేమీఁ జేయకు | భైరవి | 23 |
| విన్నవించే మిద్దరికి | ఆహిరి | 23 |
| విరహిణిమొదలనే | శ్రీరాగం | 42 |
| విఱిగినట్టి బండి | ముఖారి | 44 |
| వెగటాయనో కాక | హిజ్జిజి | 53 |
| వెడకూటముల కంటె | సామంతం | 37 |
| వెద్దువెట్టుకంత నీవు | పాడి | 5 |
| వెనక ముందెంచఁబోతే | ఆహిరి | 27 |

# అనుబంధము ౧

## తాళ్ళపాకవారి శృంగార రసపోషణము

ఈ సంపుటమున శ్రీతాళ్ళపాక అన్నమాచార్యుల కుమారుడైన శ్రీ పె
తిరుమలాచార్యులు రచించిన శృంగార కీర్తనలు 344న్నూ ప్రకటింపబడిన
శ్రీ అన్నమాచార్యుల మనుమడైన శ్రీ చిన్నతిరుమలాచార్యులు రచించిన 1
శృంగార కీర్తనలున్నూ 1962 సంవత్సరం వెలువడిన 16వ సంపుటమం
అచ్చుకాబడినవి. శ్రీ అన్నమాచార్యుల శృంగారకీర్తనలు 4000కు పైగా ఇంతవ
ముద్రితములైనది. ఇక మిగిలినవి ఆయనవే కాని ఇతరులవి లేవు. కీర్త
బాహుళ్యము వలన వచ్చిన భావమే మరల వచ్చుట తటస్థించును. కాని పునర
దోషము లేనట్లుగా ఉక్తివైచిత్ర్యమువలన శృంగారరసమును శ్రీ అన్నమాచార
పోషించిరి. భోజరాజు మొదలగు కొందరు శృంగార మొకటియే పరాహ్లాదకరమ
రసమనిపించుకొనును గాని తక్కినవి రసములే కావనుచున్నారు. శృం
రసమునకు రతి స్థాయిభావము. విష్ణువు దైవతము. సాత్వికాభినయము 
వరముగా భక్తితోకూడుకొని శృంగారరసమున నుండును. శ్రీ అన్నమాచార్యు
రాధామాధవ రతిచరితమితి, బోధావహం శ్రుతిభూషణం" అను పల్ల
(12.165) నుడివిరి. కాబట్టి వీరి శృంగారరసము భక్తితో కూడుకున్న
చున్నది. శృంగారరసభూయిష్ట కావ్యములను పరుషములు సంయుక్తములు క
లలితములు, సరళములునైన యక్షరాధిక్యముతో, వినుటకు ఇంపుగాను, శ్రీ
ప్రియముగాను, మధురముగాను, శృంగారరసరంజితముగాను రచింపవలెనని పొ
దేవుడు వచించెను. శ్రీ అన్నమాచార్యులున్నూ, ఆయన సంతతివారున్నూ 
యాది కీర్తనారూపక వాగభినయముచేతను, సాత్వికాభినయముచేతను స్థా
భావమును ప్రదర్శించిరి. క్షేత్రయ్యపై వానితో వస్త్రభూషణాద్యలంకార ఆ
అభినయముచేతను, కరచరణాద్యవయవాంగిక అభినయముచేతను చక్కగా 
ర్శించి శృంగారరసమును లెస్సగా పోషించెను. ఉత్తర హిందూస్థానమున శ్రీ చై
స్వామి, శ్రీ రూపగోస్వామిగౌడీయుడు, ఓఢ్రదేశమున జయదేవుడు తన గీతగో
మున గోపికా భక్తిని ప్రచారము చేసిరి. ఈ విధమైన గోపికాభక్తిని దక్షిణాపథ
ఆంధ్రదేశమందు గ్రంథరూపమున గేయరచనలతో ప్రచారము చేసినవారియందు
అన్నమాచార్యులు ప్రప్రథములేగాక అగ్రగణ్యులునైరి. శ్రీకృష్ణునియందు రాధయు
గోపికలును భక్తినల్పినరీతిగా, శ్రీవేంకటేశునియందు అలమేలుమంగయును

పివ్వన నఖములు వెడవెడనాటిన
కోపపు జావుల గొల్లెత
చాపున జట్టిగ చల్లలమ్మెడిని
చాపేట యెలుగున శంఖిణిజాతి ॥కుంద
గారవమున వేంకటపతి కౌఁగిట
కూరిమిబాయుప గొల్లెత
పారెకు పతవితో చల్లలమ్మెడిని
భారపుటలపుల పద్మినిజాతి ॥కుంద

సం 12. కీ॥ 9

ఇదే పంౘ్రెండవ సంపుటమున 123వ కీర్తనయందును శంఖిణి, చిత్రి
హస్తిణి, పద్మిణి అను నాలుగు స్త్రీజాతులను ప్రత్యేకముగా అన్నమాచార్యు
వర్ణించిరి. వీరిరువురును రతిభేదములనుకూడ వర్ణించిరి.

" కరుణించి పమరతిని గళిం...నంతలో (స్వే.2) " కరమెంచియుపరతి గలిం
నైతివో ,, (స్వే.35) ,, సందేహమేల యిక శయనించి సమరతుల చెందిన
ఉపరతులు సేయుమనక ,, (స్వే.29) అని క్షేత్రయ్య పేర్కొనెను.,, చ
గుబ్బల మదము సమరతినైతే గాక కన్నుల జూచినంతనే కాంక్షదీరునా ,,
13.179 ,, ఓమక యాతవితోడి ఉపరి సురతానకు యేమని వేడుకొనిన య
లోగవే ,, (12.263) అప అన్నమాచార్యులు వర్ణించిరి. ,, కరుణించి చౌ
రతుల పన్నెలివ ,, (పర.69) ,, కలిసి నిన్ను చౌశీతిగతుల దేలించినను ,, (పర.9
అని క్షేత్రయ్య కొక్కోకమందు వర్ణింపబడిన ఎనుబదినాలుగు సంఖ్యగల రతిబ
ములను గుర్తించెను. ఇంతవరకు ప్రకటింపబడిన శృంగారకీర్తనలలో రతిబ
ములను అన్నమాచార్యులు గుర్తించలేదు. నఖక్షతములను చందమామకూన
యును, నెలవంకలనియును క్షేత్రయ్య పా. 45, 75 కీర్తనలందు వర్ణించె
అధరామృతపానమును చందమామ గుటుకలని అన్నమాచార్యులు 14.148 కీర్త
పేర్కొనిరి.

## నాయికా వర్ణనము

శృంగార రసకావ్యములందు నాయికా వర్ణనము ప్రధానాంశము. అన్నమ
క్షేత్రయ్య యీవిధముగా వివిధ నాయికలను వర్ణించిరి.

## 4. విప్రలబ్ధనాయిక

కొంత బెదురు తీరిన నాయికవిప్రలబ్ధనాయిక.

" మూసిన ముత్యమువలె ముంగిట నున్నదాన నను
యేసుద్దు లెఱఁగ దైవమెఱిఁగితేఁ జాలును ॥పల్లవి॥
బెట్టి మాటలాఁడగాను ప్రియమో కాదో యంటా
గుట్టున నూరకున్నదాన గోపమా ఇది
అట్టె నావలపు నీతో నాడుకొందునా నేనే
ఇట్టె పనులెల్ల దైవమెఱిఁగితేఁ జాలును ॥మూసి॥
పీడెము నీచేతికియ్య వేళవునో కాదో యంటా
గోడమాటున నున్నదానఁ గోపమా ఇది
యేడనైనా నిల్లాండ్లు యెదురుకట్ల నుందురా
యేడకేడయిది దైవమెఱిగితేఁ జాలును ॥మూసి॥
యేచి నిన్నుఁ గూడి ఇంకా నెంతగర్వమందువంటాఁ
గూచుండేఁ బాదాలవద్దఁ గోపమా ఇది
కాచి యలమేల్మంగను కైకొంటి శ్రీవేంకటేశ
యీచాయ నీవే దైవ మెఱిఁగితేఁ జాలును ॥మూసి॥

అన్నమయ్య. 18 సం. 9 కీ.

" చిన్నదాన నేనే మెఱుగ సిగ్గయ్యీనమ్మా ॥పల్లవి॥
కన్నెలెల్ల కంచి వరదుని కౌగిటనుండు మనేరు అ.ప.
సద్దికి బొమ్మని చాలసుద్దులు చెప్పేరు
ముద్దుపెట్ట బొమ్మనేరు ముదముతో లాలించుమనేరు
మదనశాస్త్రము నేను చదివినదానగాను
సదయుడని వానితోను సరసములాడు మనేరు
మల్లెపూలపాన్పుపైని మనసు నెమ్మదితోను
ఉల్లము రంజిల్లజేసి ఒమ్మికతో నన్నుండమనేరు
పల్లవాధరి ! వినవేపడతులందరు నన్ను
వల్లభుడౌ మువ్వగోపాలునితో గూడుమనేరు,,

క్షేత్రయ్య. స్వీయ. 106

## 12. కలహాంతరిత

పతి నవమానించి, అతడు వెడలిపోయిన తరువాత పశ్చాత్తాపముతో విచారించునది.

పదివేలమొక్కులు నీపాదాలకు మొక్కేనిదే
యిదె నిన్ను వేడుకొనే నింటికిరావయ్యా ॥పల్లవి
పొత్తులమాటలు నిన్నుఁ బొదిగి యేమాడితినో
చిత్తగించి నాపై దయసేయవయ్యా
కొత్తలుగా నేనెంతగునిసి జంకించితినో
ఇత్తల నోరుచుకొని యింటికి రావయ్యా ॥పది॥
వెనకి నిన్నేమేమిసేఁతలు సేసితినో
మనవిచేకొని నన్ను మన్నించవయ్యా
తనివిదీరఁగ నిన్ను తప్పులెట్టు వట్టితినో
యెనసి నవ్వుసేసుక ఇంటికి రావయ్యా ॥పది॥
కడుఁ దమకించి చనుఁగవనిన్నెట్టొత్తితినో
చిడిముడితో నన్ను రక్షించుకోవయ్యా
అడరి శ్రీవేంకటేశ అలమేల్మంగను నేను
యెడయ కేలితివిట్టే యింటికిరావయ్యా ॥పది॥

—అన్నమయ్య 18 సం. 74 కీ.

"అనుకోవనేమున్నది అక్కరలేనందుకు ॥పల్లవి॥
ఎనసి కూడిన నన్నెడబాపినందుకు ॥అ.ప॥
మోము మోమున జేర్చి మోపీయనైతినో
అముకొని ముచ్చటలాడనైతినో
నోముఫలమింతేనో మోహనాంగిరో
పాముడిజోగివలె పోయె నా బ్రతుకు ॥అను॥
"అలమి కౌగిటజేర్చి యందుకోనైతినో
కులుకు గుబ్బలరొమ్ము గుమ్మనైతినో
తలిరుబోణిరో! వినవె తనకుగాని భూమి
ఫలమ్మై యేమి? యొవరిపాలైతేనేమి? ॥అను॥

"ఎందుకు బొంకేవురా?" క్షేత్రయ్య ప్దే—22
పాడేరు, బొంకేవు అను పదములకు పాడెదరు, బొంకెదరు అనునవి పరి
య్యైన రూపములు.

ఇతరగ్రంథములందలి ప్రయోగములు:—

"పో, పో, నవ్వే రెవరైన విన్న" దశావతార చరిత్ర—779

"మమ్మునుగన్నమ్మ యిదేటి బుద్ధి వలదే మ్రొక్కేము నీకాళ్ళకున్"
పార్వతీ పరిణయము. 1—119

"నవ్వులుపచరించునట్లు చనువుల్ వెరపేవది
మంచిమాటగాఁదు" రంగరాయ చరిత్రము 2—169

"యేమి చూఁచేవని నవ్వుచున్ బయట చేతడియొత్తి
శిరాము రక్షతో" రాధామాధవ సంవాదము—1

"స్వీకుంభివ్యధికారమిచ్చి కృశియిం—చే వెంచరాజత్వమే"
—షట్చక్రవర్తి చరిత్రము 3—140

3. ఇతరకవుల ప్రయోగములు లేనిపదములు:—

'ఒక' అను పదమునకు 'ఓ' అను రూపాంతరము లేదు. కానివ్యావహారిక భాషయందు రసమును పోషించుటకు క్షేత్రయ్య ప్రయోగించెను.

"ఓ మాటాడగానే" ప్దే—93

"నీకోమాట చెప్తారా" "ఓమాటు వచ్చిపో"

అనువ్యావహారిక లేక గ్రామ్యపదములందు ఒక అనుటకు ఓ అనియే గాన్పించుచున్నది.

శ్రీ అన్నమాచార్యులు ప్రయోగించిన అక్షర విలోప గ్రామ్యపదములు ఆనాడు వ్యావహారికములైనను కాకపోయిననుకొన్నివారిచే స్పష్టింపబడి నట్లున్నవి. 'నిరంకుశాః కవయః', అను నుడి వారివట్ల సార్థకమన వచ్చును.

1. 'కొను' అనుపదమునకు' 'కో' అను ప్రయోగము.

"కొంచెపు వెన్నెలవలెనె కోవయ్యకానికె" 12—35

"కప్పురమింద కోవమ్మ కాంతుఁడు నీకుఁ బెట్టెంపె" 13—55

"సరసమాడి విభుని చనవు చేకోరాదా" 19—322

"కోరోకోరోరాకో కోరి విడేలు" 18—61

"కోరో చల్లయునును మెరుఁగు—
గుచము లదర మెట్టినడవ" 12—240

" చుక్కిర పారత్తునాళ్ అలర్మేల్‌మంగై నాచ్చియార్ అలంకరిక్క నంబిమార్ పణం—1."

2. " వాల్యుం. 2.నెం. 69. (టి.టి. 50)" 22.5.1477 "

" అలమేల్మంగై నాచ్చియార్ సంధి."

సంధి అనగా నైవేద్యము. శ్రీవేంకటేశ్వరుని ఆయన వక్షస్థలముననున్న అలమేలుమంగను తాకి అలంకరించి పూజించి నైవేద్యము పెట్టే అధికారము ' నంబిమార్ ' అనగా వైఖానసులకే ఉన్నది. శ్రీవైష్ణవులు పరిచారకులు మాత్రమే. గుడి పణియము శ్రీవైష్ణవులే చేయుచుండిరి. అనాదిగా జరిగే పూజాదికములకు శాసనం ఏర్పడటం అలమేల్మంగ విషయమై వైఖానసులకు శ్రీవైష్ణవులకుమధ్య అంకురించిన భేదాభిప్రాయములే కారణమని తోచుచున్నది.

3. "వాల్యుం. 3. నెం. 4. (టి.టి. 276) 1.3.1506"

" కర్తధర్మాపురంశిట్టము శెట్టి" తిరువేంగడముడైయార్ పునుగు కాప్పు వాత్తియరులిఅలమేల్మంగైనాచ్చియార్ తిరుమంజనం కొండు".

4. "వాల్యుం. 4. నెం. 6. (టి.టి. 589) 31.10. 1530"

తాళ్ళపాకతిరుమలాచార్యుల కైంకర్యం "అలమేల్మంగై నాచ్చియార్ తిరు నక్షత్రం ఒత్రముక్కు పడి 13 ......"ప్రతినెల శ్రీవేంకటేశ్వరుల తిరునక్షత్రం శ్రవణం ఉత్సవం జరిపేలాగున ప్రతినెల అలమేల్మంగై తిరునక్షత్రం ఉత్తరా నక్షత్ర ఉత్సవం జరిపేందుకు పై ఉభయం. ఇదిగాక పంగుణినెలతో వచ్చే ఉత్తరానక్షత్రంనాడు తాళ్ళపాకవారు శ్రీవైష్ణవులతో కలసి ( నంబిమార్ సింగలాగ) వైఖానసులను మినహాయించి అలమేల్మంగై పుష్పతోటలో వనభోజనం చేసే ఏర్పాటుకూడ చేసిరి.

5. " వాల్యుం 4, నెం. 54, 55. (టి టి. 544, 545) 26.12. 1535."

" తిరువేంగడముడైయాన్ అలర్మేల్మంగై నాచ్చియారుక్కుం తిరువాళ్ నడక్కుం పడిక్కు———" అని శాసనం చెక్కించి అచ్యుతరాయమహారాయలవారు లక్ష్మీదేవి మహోత్సవమును ప్రవేశ పెట్టెను.

6. " వాల్యుం. 5. నెం. 5. (టి టి. 510) 5.2.1543."

